క్లుప్తంగా

ఉపాధి బిల్లులు వెంటనే చెల్లించండి



మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి: మండలంలో ఉపాధి హామీ బిల్లులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, త్వరిత గతిన వాటిని చెల్లించేందుకు అధికారులు కృషి చేయాలని బుక్కపట్నం ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి సూచించారు. బుక్కపట్నం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నెలల తరబడి బిల్లులు పడకపోవడంతో ఉపాధి హామీ కూలీలు, ఉద్యానవన రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండలంలో రూ.7 లక్షల పనులకు మండల సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేసినట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆదినారాయణ, సూపరింటెండెంట్ అశోక్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉప సర్పంచ్ మృతి



కృష్ణారెడ్డి (ఫైల్)

తలుపుల : ఉడమలకుర్తి గ్రామ ఉప సర్పంచ్ ఇందుకూరిపల్లి మాస్ కృష్ణారెడ్డి(53)అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు గ్రామానికి వెళ్లి కృష్ణారెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఫయాజ్ అహమ్మద్, వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ప్రసాద్‌రెడ్డి, సీనియర్ నాయకులు వివేకానందరెడ్డి, మాజీ ఎంపీపీ రామిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సురేంద్రారెడ్డి, నాయకులు బ్రహ్మనందరెడ్డి, బీసీ సెల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

కదిరి అర్బన్: మండలంలోని యర్రదొడ్డి గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను డీఎల్‌డీఓ వెంకటరత్నం పరిశీలించారు. రోజూ క్రమం తప్పకుండా ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమం చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఐవీఆర్ఎస్ కాల్స్‌పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్‌కు పరామర్శ



రవీంద్రారెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా

గాండ్లపెంట: వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి ఆసుపత్రిలో కాలికి చికిత్స చేయించుకుని గాండ్లపెంటకు వచ్చారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా బుధవారం రవీంద్రారెడ్డి స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎంపీటీసీ హైదర్‌వలీ, నాయకుడు రామాంజులరెడ్డి ఉన్నారు.

బాధితుడికి పరామర్శ

బత్తలపల్లి: వెంకటగారిపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత, మాజీ స్టోర్ డీలర్ ఆదెప్ప కుమారుడు వెంకటరమణ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. సమాచారం అందుకున్న వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి బుధవారం అనంతపురంలోని ప్రైవేటు ఆస్పత్రిలో బాధితుడిని పరామర్శించారు. ఆయన వెంట పార్టీ నేతలు భాస్కర్‌రెడ్డి, బోయపాటి సూర్యనారాయణ, బండి ఆదినారాయణ, నరేంద్ర, అక్కిం ముసలప్ప ఉన్నారు.

ఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్షుడికి సన్మానం



రామ్మోహన్‌ను సన్మానిస్తున్న వైఎస్సార్‌టీఎఫ్ నాయకులు

పుట్టపర్తి టౌన్: శ్రీసత్యసాయి జిల్లా ఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన లింగా రామ్మోహన్‌ను బుధవారం ఆయన స్వగృహంలో వైఎస్సార్ టీఎఫ్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాజీ లేని పోరాటం చేయాలని వారు కోరారు. వైఎస్సార్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.వి రమణారెడ్డి, నాయకులు ప్రతాప్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాజగోపాల్, కిష్టప్ప, ప్రకాశ్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, శంకర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, సుధాకర్ తదితరులు ఉన్నారు.

క్రీడాపోటీల్లో మెరిసిన విద్యార్థులు



తంగేడుకుంట జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు



పతకాలు సాధించిన బ్రాహ్మణపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయులు



రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థినులను అభినందిస్తున్న, ధర్మవరం జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం, పీడీలు

అనంతపురం ఆర్డీటీ స్టేడియం, విశాఖపట్నం జిల్లా అనకాపల్లిలో జరిగిన పోటీల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఎస్‌జీఎఫ్, కూడో పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబర్చడంతో నిర్వాహకులు వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈనేపథ్యంలో బుధవారం ఆయా పాఠశాలల్లో క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

కదిరి అర్బన్: విశాఖపట్నం జిల్లా అనకాపల్లిలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి కూడో పోటీల్లో కదిరి మండలం కదిరి బ్రాహ్మణపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విదార్థులు ప్రతిభ చాటారు. పదో తరగతి చదివే యాసిన్‌ఖాన్, ఎలీషాలు బంగారు, పదో తరగతి విద్యార్థి వేణుకుమార్, 7వ తరగతి సలాం, 9వ తరగతి అక్రమ్‌ఖాన్ సిల్వర్ పతకాలు సాధించారని పాఠశాల హెచ్ఎం శంకర్‌బాబు తెలిపారు. బుధవారం పాఠశాలలో ప్రతిభ చాటిన విద్యార్థులను హెచ్ఎంతోపాటు పీడీ రాజ్, విద్యాకమిటీ చైర్మన్ లలితమ్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

కదిరి అర్బన్: ఇటీవల అనంతపురం ఆర్డీటీ గ్రౌండ్‌లో జరిగిన ఎస్‌జీఎఫ్ పోటీల్లో పట్టణంలోని జైన్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో కరాటే అండర్ 17-74 కేజీల విభాగంలో రబ్బన్, 82 కేజీల విభాగంలో రెహాన్, అండర్ -17 ఫుట్‌బాల్ విభాగంలో అనస్‌లు పాల్గొంటారని హెచ్ఎం ఉమామహేశ్వర్ తెలిపారు.



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కదిరి జైన్ పాఠశాల విద్యార్థులు

ఓడీచెరువు: ఇటీవల విశాఖపట్నంలో జరిగిన కూడో పోటీల్లో తంగేడుకుంట జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు విద్యార్థులకు పథకాలు సాధించినట్లు పీఈటీ రాజేష్ తెలిపారు. విద్యార్థులు జశ్విత, లోహితా బంగారు, మహిత, హేమశ్రీ వెండి పతకాలు సాధించారన్నారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు తిరుపాల్ నాయక్ మనోహర్, చంద్రకళ, కూడో రాష్ట్ర ట్రెజరర్ ఉడమలకుర్తి హరిప్రసాద్ విద్యార్థులను అభినందించారు.

ధర్మవరం అర్బన్: ఇటీవల అనంతపురం ఆర్డీటీ స్టేడియంలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ పోటీల్లో స్థానిక జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చాటినట్లు హెచ్ఎం సుమన, పీడీలు సరళ, స్వరూప తెలిపారు. ఈసందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థినులు సి.సాహిత్య, కె.హారిక, ఎస్.ధమరేశ్వరి, టి.ఎస్.సీమకౌసర్, కె.వైష్ణవి, ఎస్.అఖిలభాను, ఎస్.రుక్సానా, జి.సుస్మిత, ప్రణీత, ఎం.విష్ణుశ్రీను హెచ్ఎం, పీడీలతో పాటు జూడో కోచ్‌లు ఇనాయత్‌భాష, నవ్యశ్రీ, ఉపాధ్యాయులు అభినందించారు.

'నరసింహులు..నోరు అదుపులో పెట్టుకో'

నల్లమాడ: 'నరసింహులు నోరు అదుపులో పెట్టుకో...మా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదు' అని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చిట్టిబాల ఆదినారాయణరెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ యూత్ కన్వీనర్ బడా నాగార్జునరెడ్డి హితవు పలికారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం వారు మాట్లాడారు. సీఎంగా జగన్‌కు ఒక్కసారి అవకాశమిస్తే ప్రజకు ఏమీ చేయకుండా వంచించారని, పులివెందులలో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగాయని ఓ వీడియోలో జగన్‌కు వ్యతిరేకంగా నరసింహులు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కనీసం వార్డు మెంబర్ స్థాయి కూడా లేని నరసింహులు మాజీ సీఎం వైఎస్ జగన్ గురించి మాట్లాడటం అవివేకమే అవుతుందన్నారు. నల్లమాడ మండలం మసకవంకపల్లికి చెందిన నరసింహులు ఎల్ఐసీ ఏజెంట్‌గా కదిరి, పుట్టపర్తి నియోజకవర్గాల్లో ప్రజలకు చేసిన మోసాలు అందరికీ తెలుసన్నారు. ధైర్యముంటే నల్లమాడకు వచ్చి ప్రజల సమక్షంలో ఎవరు ఏం చేశారో, ఏం చేయలేదో తమతో చర్చించాలని సవాల్ విసిరారు. వైఎస్సార్ బీసీ సెల్ జిల్లా సంయుక్త కార్యదర్శి పారకల రమణ, సోషల్ మీడియా మండల కో ఆర్డినేటర్ కృష్ణవర్ధన్‌రెడ్డి, వైస్ కన్వీనర్ రాంమోహన్‌రెడ్డి, నాయకులు మాధవరెడ్డి, రామక్రిష్ణారెడ్డి, శీనానాయక్, చంద్రశేఖర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మహేష్‌నాయక్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఆరోగ్యకర మహిళలతో బలమైన కుటుంబాలు



పట్నంలో మాట్లాడుతున్న వైద్యులు

తాడిమర్రి: ఆరోగ్యకరమైన మహిళలతోనే బలమైన కుటుంబాలు ఆవిర్భవిస్తాయని వైద్యాధికారులు హరిత, గోవర్ధన్ నాయుడు పేర్కొన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం స్వస్థ్ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు వివిధ రకాల వైద్య పరీక్షలు చేశారు. సర్పంచ్ బండారు బాలమ్మ పాల్గొన్నారు.

కదిరి అర్బన్: పట్నం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో బుధవారం 'స్వస్థ్ నారీ సశక్తి పరివార్' కార్యక్రమం జరిగింది. వైద్యాధికారి వినోద్‌కుమార్, స్పెషలిస్ట్ వైద్యుడు లక్ష్మీపతినాయక్, సీహెచ్ఓ లక్ష్మీదేవమ్మ, సూపర్‌వైజర్లు విజయ్‌శేఖర్‌రావు, పద్మజ, హెల్త్ అసిస్టెంట్లు మున్నా, సురేంద్రనాయక్‌పాల్గొన్నారు.

గాండ్లపెంట: వేపరాల గ్రామంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమం కింద బుధవారం వైద్యాధికారి మహేశ్వరమారుతి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 83 మంది ని పరీక్షించి మందులను అందించారు. డిప్యూటీహెచ్ఈఓ విజయ్‌కుమార్, సూపర్‌వైజర్ ఉపేంద్రారెడ్డి పాల్గొన్నారు.

తనకల్లు: కొక్కంటి ప్రాథమికారోగ్య కేంద్రంలో బుధవారం స్వస్థ్ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని ఎంపీపీ వైవీ కౌసల్య , వైద్యాధికారి లోకేశ్వర్‌రెడ్డి అన్నారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ రామానాయక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

నల్లచెరువు: మహిళల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం స్వస్థ్ నారీ- సశక్తి పరివార్ కార్యక్రమం ప్రవేశ పెట్టిందని మండల వైద్యాధికారి డాక్టర్ అలేఖ్య పేర్కొన్నారు. స్థానిక పీహెచ్‌సీలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య సిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించారు.

చెన్నేకొత్తపల్లి: 'స్వస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎన్ఎస్‌గేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కేన్సర్ స్క్రీనింగ్, రక్త పరీక్షలు పరీక్షలు చేశారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మహిళలకు అవగాహన కల్పించారు. సీడీపీఓ కవితాదేవి, అంగన్‌వాడీ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

పుట్టపర్తి టౌన్: బుక్కపట్నంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ సశక్తి పరివార్ కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాన్ని డాక్టర్ సురేష్ జెండా ఊపి ప్రారంభించారు. మాజీ సర్పంచ్ యశోద, సూపర్‌వైజర్ లింగా రామ్మోహన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ముదిగుబ్బ: స్థానిక పీహెచ్‌సీలో బుధవారం స్వస్థ్ నారీ సశక్తి పరివార్ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ శ్వేత, సీఐ శివరాముడు, ఎంఈఓ రమణప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్లష్టర్ ఇన్‌చార్జ్ తుమ్మల మనోహర్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



తాడిమర్రిలో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ప్రదర్శిస్తున్న దృశ్యం

కనగానపల్లి: పౌష్టికాహారం తీసుకునే వారు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రశాంతి తెలిపారు. బుధవారం కనగానపల్లిలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార పదార్థాలతో స్టాళ్లను ఏర్పాటుచేసి పోషకాహార విలువల గురించి తెలియజేశారు. అనంతరం అంగన్‌వాడీలు ఆరోగ్య కార్యకర్తలతో కలిసి స్థానిక ఆరోగ్య కేంద్రం నుంచి అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు, హెల్త్‌సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

తాడిమర్రి: పౌష్టికాహారం తీసుకుంటే గర్భిణులతో పాటు పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లలితమ్మ పేర్కొన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం పోషణ్ మా కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టకాహారాన్ని ప్రదర్శించారు. సర్పంచ్ బండారు బాలమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గాండ్లపెంట: మలమీదపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసోత్సవాలను కార్యకర్త లక్ష్మీదేవి నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల తల్లిదండ్రులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేంద్రంలో పౌష్టికాహార ప్రాముఖ్యతను తెలియజేశారు.

కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికీ విశ్వకర్మ ఆదర్శం



విశ్వకర్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు

పుట్టపర్తి టౌన్: విశ్వకర్మ దేవతల శిల్పికాదని, కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికీ ఆదర్శమని ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులుతోపాటు పోలీస్ అధికారులు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఓ సుజాత, సూపరింటెండెంట్ సరస్వతి, ఆర్ఐలు మహేష్, వలి, ఆర్ఎస్ఐలు వీరన్న, వెంకటేశ్వర్లు, ప్రదీప్‌సింగ్, ఏఎస్ఐలు శ్రీరాములు, షౌకత్‌వలి, సిబ్బంది పాల్గొన్నారు

బత్తలపల్లి: దైవిక వాస్తుశిల్పి విశ్వకర్మ జయంతిని మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం ఎంపీడీఓ నరసింహనాయుడు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి శ్రీనివాసులు, కార్యాలయ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

జీవిమాను సర్కిల్ ఏరియాలో వైద్య శిబిరం



జ్వర పీడితులకు వైద్య సేవలు అందిస్తున్న దృశ్యం

సాక్షి ఎఫెక్ట్..

కదిరి టౌన్: జీవిమాను సర్కిల్ ఏరియాలో బుధవారం వైద్యాధికారులు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కదిరి.. జ్వరాలతో బెదిరి శీర్షికన బుధవారం సాక్షిలో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు జీవిమాను సర్కిల్ ఏరియాలో వైద్యశిబిరం ఏర్పాటు చేసి రోగులకు మందులు పంపిణీ చేశారు. జీవిమాను సర్కిల్, నిజాంవలీ కాలనీలో పారిశుధ్య పనులు చేపట్టారు. కార్యక్రమంలో పడమర మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ దేవళనాయక్, సూపర్‌వైజర్ శశిధర్, కదిరి అర్బన్ హెల్త్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అధిక వడ్డీలు వసూలు చేస్తే కఠిన చర్యలు

ధర్మవరం: పట్టణంలో ఎవరైనా అధిక వడ్డీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టూ టౌన్ సీఐ రెడ్డెప్ప హెచ్చరించారు. బుధవారం ఆయన ఇందిరమ్మకాలనీలో స్థానికులతో సమావేశమై బాల్య వివాహాలు, సైబర్ క్రైం, డయల్ 100, శక్తియాప్ తదితర వాటిపై అవగాహన కల్పించారు.

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ఎర్రగుంట, ఎల్‌సీకేపురం తదితర కాలనీల్లో బుధవారం వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. రౌడీషీటర్లు, అనుమానితుల ఇళ్లను తనిఖీ చేశారు. ఎవరైనా కొత్త వ్యక్తులు బాడుగకు ఇల్లు ఇచ్చే సమయంలో వారి వివరాలు తనిఖీ చేసుకోవాలని సీఐ కాలనీవాసులకు సూచించారు.

విలువలతో కూడిన విద్య అందించాలి

ధర్మవరం అర్బన్: విద్యార్థినులకు విలువలతో కూడిన విద్యను అందించాలని ఆర్‌జేడీ సురేష్ బాబు, డీఐఈఓ చెన్నకేశవులు అధ్యాపకులకు సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను బుధవారం వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో తరగతి గదులను రికార్డులను పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపాల్ వనితావాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బైక్‌ర్యాలీ

కదిరి అర్బన్: యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం రణభేరి కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు బైక్ ర్యాలీ చేపట్టారు. యూటీఎఫ్ నాయకులు జయచంద్రారెడ్డి, శ్రీనివాసులు, సురేష్‌కుమార్ మాట్లాడుతూ 12వ పీఆర్‌సీని నియమించి 30 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. బోధనేతర కార్యక్రమాలతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్నారని ఆరోపించారు. నాయకులు సుధాకర్, తాహిర్‌వలీ, ఆజంబాషా,సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఒలింపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ

ధర్మవరం రూరల్: ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ ఎగ్జామ్స్‌లో నాగలూరు వద్ద వున్న రూపారాజా పీసీఎంఆర్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షలలో ఇద్దరు విద్యార్థులు నగదు బహుమతి, 31 మంది వివిధ పతకాలను సాధించారన్నారు. పతకాలను సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రూపారాజుకృష్ణ, జగదీష్, కరస్పాండెంట్ నాగమోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నరేష్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు తప్పనిసరి



రైతులకు సూచనలిస్తున్న ఏడీఏ, ఏఓలు

చెన్నేకొత్తపల్లి: రైతులు తాము సాగుచేసిన పంటలన్నింటినీ ఈ-పంటలో నమోదు చేయించుకోవాలని వ్యవసాయ శాఖ ధర్మవరం ఏడీఏ లక్ష్మానాయక్ సూచించారు. లేకపోతే ప్రభుత్వ పథకాలేవీ వర్తించవన్నారు. బుధవారం మండల వ్యవసాయాధికారి మురళీకృష్ణ ఆధ్వర్యంలో నామాల గ్రామ సమీపంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏడీఏ లక్ష్మానాయక్ మాట్లాడుతూ.. పంట సాగు చేసేందుకు నాణ్యమైన విత్తనాలను ఎంచుకోవాలన్నారు. వీలైనంత వరకూ యూరియా వాడకాన్ని తగ్గించుకోవాలన్నారు. పురుగు మందును పిచికారీ చేసే సమయంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యవసాయాధికారులు రైతులకు అందుబాటులో ఉండి సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఈఓ రామ్మోహన్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

కార్యదర్శికి ప్రజాప్రతినిధులు, అధికారుల ఆపన్నహస్తం



జీవ్లా నాయక్

పుట్టపర్తి: తీవ్ర అనారోగ్యంతో బెంగళూరులో చికిత్స పొందుతున్న బుక్కపట్నం మండలం కృష్ణాపురం పంచాయతీ కార్యదర్శి జీవ్లా నాయక్ వైద్యం కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు ఆపన్నహస్తం అందించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి విషయాన్ని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధరరెడ్డికి ఫోన్‌లో తెలియజేశారు. వెంటనే స్పందించిన మాజీ ఎమ్మెల్యే రూ.25 వేలు ఆర్థికసాయం అందించారు. ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి రూ.25 వేలు, సూపరింటెండెంట్ అశోక్ కుమార్ రెడ్డి రూ.10 వేలు మండలంలో ఉన్న 13 మంది సర్పంచ్‌లు ఒక్కొక్కరు రూ.10 వేల చొప్పున విరాళాలు ప్రకటించారు. కార్యదర్శులు, ఇతర అధికారులు మొత్తం రూ.2.5 లక్షలు సేకరించినట్లు ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. జీవ్లా నాయక్ త్వరగా కోలుకోవాలని మాజీ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ,ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆకాంక్షించారు.

'గాలికుంటు'పై అప్రమత్తంగా ఉండాలి

ఎన్పీకుంట: పశువులకు సోకే గాలికుంటు వ్యాధిపట్ల పాడిరైతులు అప్రమత్తంగా ఉండాలని మండల ఇన్‌చార్జ్ పశువైద్యాధికారి డాక్టర్ నారాయణస్వామి నాయక్ సూచించారు. దిగువపల్లి, నాయనివారిపల్లిలో వెటర్నరీ అసిస్టెంట్లు బుధవారం పశువులలో గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేశారు. వెటర్నరీ అసిస్టెంట్లు మల్లికార్జున, హేమంత్, నరసింహులు, అశ్విన్‌కుమార్‌నాయుడు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

పుట్టపర్తి: ఈ నెల 5న ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులందుకున్న ఉపాధ్యాయులు, డీఎస్సీలో కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులను బుక్కపట్నం మండలం సిద్ధరాంపురం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు బుధవారం ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు చెన్నకృష్ణారెడ్డి, ఆర్‌డబ్ల్యూస్ రిటైర్డు అధికారి కృష్ణారెడ్డి, శంకర్, హనుమంతరెడ్డి,లక్ష్మీనారాయణ, అమీర్, రియాజ్, వేణుగోపాల్‌రెడ్డి ,వెంకట స్వామి తదితరులు పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్న పాఠశాల హెచ్ఎం శ్రీకాంత్, అనిల్ కుమార్, బాబు, అమీర్ వలి, అర్ట్స్ టీచర్ అలీ, డీఎస్సీలో ఉద్యోగం సాధించిన సిద్ధరాంపురం పంచాయతీకి చెందిన రమణారెడ్డి, రఫీ, చెన్నారెడ్డి, విజయలక్ష్మిని ఘనంగా సన్మానించారు. అలాగే పాఠశాలలో చదివే 12 మంది విద్యార్థులకు సత్యసాయి భక్తురాలు దివంగత సుందరవల్లి జ్ఞాపకార్థం గూనిపల్లికి చెందిన సత్యసాయి భక్తులు సైకిళ్లు అందించారు.

పీజీఆర్ఎస్ ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించండి

ముదిగుబ్బ: పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత వ్యవధిలో పరిష్కరించాలని ఆర్డీఓ మహేష్ రెవెన్యూ అధికారులకు సూచించారు. బుధవారం ఆయన అడవి బ్రాహ్మణపల్లి తండా, తప్పెటవారిపల్లిలో భూ వివాదంపై విచారణ చేపట్టారు. రికార్డుల ప్రకారంగా తగాదాను పరిష్కరించాలని తహసీల్దార్ నారాయణస్వామికి సూచించారు.

నేడు విద్యుత్ అంతరాయం

ధర్మవరం రూరల్: స్థానిక మార్కెట్ యార్డ్ సబ్ స్టేషన్‌లో గురువారం 33 కేవి లైన్ మరమ్మతుల కారణంగా గొట్లూరు, నాగలూరు, మల్లేనిపల్లి, తుమ్మల, తిప్పేపల్లి, శివానగర్, శాంతినగర్, కేశవనగర్, డి.చెర్లోపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో గురువారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ జానకి రామయ్య తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

చట్టాలపై అవగాహన అవసరం

తలుపుల: బాలికలకు చట్టాలపై అవగాహన అవసరమని ఐసీడీఎస్ పీడీ ప్రమీల అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా స్కూల్‌లో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కల్పన అధ్యక్షతన బుధవారం బాలికల సంరక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా బాల్యవివాహాల నిర్మూలన, లైంగిక వేధింపుల నుంచి రక్షణ ఎలా పొందాలో వివరించారు. కార్యక్రమంలో జిల్లా బాలికల విభాగం అధికారిణి నాగలక్ష్మి, మహిళా పోలీస్ గౌతమి, ప్రసన్నలక్ష్మి, అంగన్‌వాడీ వర్కర్ సుశీల పాల్గొన్నారు.

టమాట సాగు చేయొద్దు

ధర్మవరం రూరల్: మార్కెట్‌లో టమాట ధరలు పడిపోయాయని, ఇంక పంట సాగు చేయొద్దని ఉద్యాన శాఖ అధికారిణి అమరేశ్వరి రైతులకు సూచించారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా 480 హెక్టార్లలో ప్రస్తుతం టమోట పంట సాగైందని, ఇంకా రెండు, మూడు నెలల పాటు పంట కోతకు వచ్చే అవకాశం ఉందన్నారు.

రైతులకు అందుబాటులో చీనీ మొక్కలు

ధర్మవరం రూరల్: చిగిచెర్ల వద్ద వున్న ఉద్యానశాఖ నర్సరీలో చీనీ మొక్కలు అందుబాటులో ఉన్నాయని ఉద్యానశాఖ అధికారిణి అమరేశ్వరి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కావాల్సిన రైతులు 7382386882 నంబరులో సంప్రదించాలని సూచించారు.

సంక్షిప్త సమాచారం

విద్యుత్ ఉద్యోగుల నిరసన

ముదిగుబ్బ: విద్యుత్‌శాఖ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు బుధవారం ఏఈ కార్యాలయం వద్ద ట్రాన్స్‌కో సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో సిబ్బంది రవి, అశోక్ మాట్లాడుతూ పెండింగ్‌లో వున్న డీఏలు, ఈపీఎఫ్‌లు ఇవ్వాలన్నారు. జెఎల్ఎంలకు ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వృద్ధురాలికి అంత్యక్రియలు

పుట్టపర్తి టౌన్: గోకులంలో బుధవారం అనారోగ్యంతో రంగమ్మ (79) అనే మహిళ మృతి చెందింది. ఆమె మనవడు ఖిద్మత్ ఎ ఖల్క్ చారిటబుల్ ట్రస్ట్‌ను ఆశ్రయించాడు. దీంతో ట్రస్ట్ సభ్యులు షామీర్, గోపి షెక్షావలి రంగమ్మ మృతదేహాన్ని కర్ణాటకనాగేపల్లి వద్ద ఉన్న హిందూ శ్మశాన వాటికకు తరలించి అంత్యక్రియలు పూర్తి చేశారు.

ఘనంగా గంగమ్మ జాతర

నల్లమాడ: వంకరకుంట ఎస్సీ కాలనీలో బుధవారం గంగమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. మహిళలు గ్రామ దేవత గంగమ్మకు సామూహిక బోనాలు సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తండ్రి, మాజీ రెస్కో చైర్మన్ దుద్దుకుంట వెంకట్రామిరెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కుళ్లాయప్ప, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చిట్టిబాల ఆదినారాయణరెడ్డి, నాయకులు ఓబిరెడ్డి, విజయశేఖర్‌రెడ్డి, కేశవ, నాగప్ప, అరవిందరెడ్డి, కృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, మిలటరీ పుల్లప్ప, ఉరమల చంద్రాయుడు, ప్రకాష్, రామచంద్ర, రమణప్ప ఉన్నారు.